

అనుదినం.. జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
08 పేజీలు | శనివారం 28 అక్టోబర్ 2023 | www.navatelangana.com

ఇక్కట్లు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలి

- కౌంటింగ్ సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్, సీపీ
- అధికారులకు పలు సూచనలు

2లో...



జీజీహెచ్‌కు ప్రశంసా పత్రం

- తల్లిపాల వారోత్సవాల్లో జాతీయ స్థాయిలో గుర్తింపు
- సూపరింటెండెంట్ ప్రతిమరాజ్ వెల్లడి

8లో...



రూరల్ భూపతిరెడ్డికే

ఎల్లారెడ్డి టికెట్ మదన్‌మోహన్‌కు..

- కాంగ్రెస్ రెండో జాబితా విడుదల
- ఆయా నియోజకవర్గాల్లో ఆ పార్టీ శ్రేణుల జోష్
- నిజామాబాద్ అర్బన్, కామారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ టికెట్‌లు పెండింగ్

నవతెలంగాణ-నిజామాబాద్‌డెస్క్/నిజామాబాద్‌సిటీ



ఎల్లారెడ్డిలో సంబురాలు చేసుకుంటున్న మదన్‌మోహన్ అభిమానులు



భూపతిరెడ్డి   మదన్‌మోహన్‌రావు

ఉత్కంఠకు తెరపడింది. నిజామాబాద్ రూరల్, ఎల్లారెడ్డి నియోజకవర్గాల కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక పీడముడి వీడింది. రూరల్ నుంచి భూపతిరెడ్డికి టికెట్ కేటాయించిన కాంగ్రెస్ అధిష్టానం.. ఎల్లారెడ్డి నుంచి మదన్‌మోహన్‌రావుకు టికెట్ ఖరారు చేసింది.

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల రెండో విడుత జాబితాను శుక్రవారం విడుదల చేసింది. టికెట్‌ల కేటాయింపులో కాంగ్రెస్ అధిష్టానం ఆచీతూచీ వ్యవహరిస్తుంది. సర్వే ఫలితాలకు తోడు స్థానికంగా ప్రజాధరణ ఉన్న వారికే, గెలిచే అభ్యర్థులకే టికెట్ కేటాయిస్తామంటూ ముందు నుంచి చెప్తూ వస్తున్న విషయం తెలిసింది. అయితే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 9 నియోజకవర్గాలకు గాను మొదటి విడుతలో ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాలకు ముత్యాల సునీల్‌రెడ్డి, ప్రొద్దుటూరి వినయ్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డికి టికెట్‌లు కేటాయించిన విషయం విధితమే. తాజాగా విడుదల చేసిన జాబితాలో నిజామాబాద్ రూరల్‌కు మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి, ఎల్లారెడ్డికి మదన్‌మోహన్‌కు టికెట్ ఖరారు చేసింది. రూరల్‌లో భూపతిరెడ్డితో పాటు నగేశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి టికెట్ కోసం ప్రయత్నం చేయగా.. చివరికి భూపతిరెడ్డికి ఖరారు అయింది. అయితే ఇటీవల కాంగ్రెస్ నాయకులు మండవ వెంకటేశ్వర్‌రావును కలవడంతో ఆయనను పార్టీలో చేర్చుకొని రూరల్ టికెట్ కేటాయిస్తారేమోనని చర్చలు కొనసాగాయి. అనేక పరిణామాల నేపథ్యంలో చివరికి పార్టీ అధిష్టానం భూపతిరెడ్డికి టికెట్ కేటాయించింది.

ఇక ఎల్లారెడ్డిలో మదన్‌మోహన్‌తో పాటు వడ్డేపల్లి సుభాశ్‌రెడ్డి టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నం చేయగా.. చివరకు అధిష్టానం మదన్‌మోహన్ వైపు మొగ్గు చూపింది. అయితే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇంకా నాలుగు నియోజకవర్గాలకు అభ్యర్థులను కేటాయించ నుంది.

నిజామాబాద్ అర్బన్‌తో పాటు కామారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. అర్బన్ నుంచి మాజీ మేయర్ సంజయ్, బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్, కేశ వేణు టికెట్ రేసులో ఉండగా.. తాజాగా ఆకుల లలిత కాంగ్రెస్‌లో చేరడంతో అర్బన్ టికెట్‌పై పీడముడి నెలకొంది.

మిగతా 2లో...



వడ్లు కొనుగోలు చేస్తున్న వ్యాపారులు

రైతన్న కష్టం దళారుల పాలు

- కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాక అవస్తలు
- ఎన్నికల హడావుడిలోనే అధికార యంత్రాంగం..?

నవతెలంగాణ-నసురుల్లాబాద్

ఆరుగాలం కష్టించి పండించిన పంట అమ్మకం సమయంలో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు వరి ధాన్యం కొనడానికి ముందుకు రాకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. బాన్సువాడ డివిజన్ పరిధిలోని బీర్కూర్, నసురుల్లాబాద్, బాన్సువాడ మండలాల సాగుభుములు నిజాంసాగర్ ప్రధాన కాలువ కింది ఎక్కువగా వరి పంట సాగు చేశారు. ఇందులో ముందస్తుగా నాట్లు వేశారు.

బాన్సువాడ డివిజన్ పరిధిలో గత 15 రోజులుగా ధాన్యం కోతలు పనులు ప్రారంభం అయ్యాయి. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం, మరో వైపు వరి కోతల సమయంలో అకాల వర్షాలు సంభవించి రైతులకు అపారమైన నష్టం వాటిల్లుతుందనే ఆలోచనతో రైతులు దళారులను ఆశ్రయిస్తున్నారు. బాన్సువాడ డివిజన్ పరిధిలో ని బీర్కూర్ లో మూడు సహకార సంఘాలు, నసురుల్లాబాద్ మండలంలో నాలుగు సహకార సంఘాలు ఉన్నాయి. బాన్సువాడ మండలంలో ఐదు సహకార సంఘాలు ఉన్నాయి. ఈ సంఘాల ద్వారా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల నుంచి

మిగతా 2లో...

ఎన్నికల బృందాలు సమిష్టిగా పనిచేయాలి

- ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేశ్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ జితేశ్ వి పాటిల్

జిల్లాలో శాసనసభ ఎన్నికలు సజావుగా నిర్వహించుటకు ఏర్పాటు చేసిన బృందాలన్నీ పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఎన్నికల విధులు, బాధ్యతలపై నోడల్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్ర మోహన్‌తో కలిసి మాట్లాడారు. ఎన్నికలలో ప్రధానమైన టీమ్‌లలో మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, వ్యయ నిర్వహణ కమిటీల పాత్ర ప్రధానమైనవని , ఈ రెండు కమిటీలు చక్కటి సమన్వయంతో పనిచేస్తే ఎలాంటి ఒత్తిడులు లేకుండా మిగతా ఎన్నికల ప్రక్రియ సజావుగా బీచేయవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, సి-విజిల్ యాప్, సువిధ, ఏం.సి.సి., వ్యయ నిర్వహణ కమిటీ, ఏం.సి.ఏం.సి. కమిటీల పనితీరును తెలుసుకుంటూ దిశా నిర్దేశం చేశారు. శనివారం, సోమవారం ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు మాస్టర్ ట్రైనీల ద్వారా శిక్షణ ఇవ్వనున్నామన్నారు.

మిగతా 2లో...

ఎట్టకేలకు..

- కాంగ్రెస్‌లో చేరిన ఆకుల లలిత, ఏనుగు రవీందర్‌రెడ్డి
- ఢిల్లీ వెళ్లిన మాజీ ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-కంఠేశ్వర్/ఎల్లారెడ్డి



ఏఐసీసీ ప్రెసిడెంట్ ఖర్గే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

గత కొద్ది రోజులుగా కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్న మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి ఎట్టకేలకు కాంగ్రెస్‌లో చేరారు. శుక్రవారం ఢిల్లీ వెళ్లి ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లిఖార్జున ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసిన ఆకుల లలిత గత వారం రోజులు క్రితం రాహుల్ గాంధీ నిజామాబాద్ జిల్లాకు వచ్చిన సందర్భంలో పార్టీలో చేరే ప్రణాళిక సిద్ధం చేసుకున్నప్పటికీ స్థానిక కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నట్టు సమాచారం.

పార్టీలో ఆకుల చేరితే టికెట్ కూడా ఆమెకే అన్న ప్రచారం కూడా పెద్ద ఎత్తున జరిగింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్మూర్ శాసనసభ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఆనాడు ఓటమి పాలయ్యారు. అప్పటి పరిస్థితులకు అనుగుణంగా బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. నిజామాబాద్ అర్బన్ స్థానంలో మున్నారు

మిగతా 2లో...

c
m
y
k

మరోసారి ఆశీర్వదించండి

- మిగిలిన అభివృద్ధి చేస్తా : మంత్రి ప్రశాంత్ రెడ్డి



బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువా కప్పుతున్న వేముల

నవతెలంగాణ-మెండోరా

మళ్ళీ ఆశీర్వదిం చండి.. మిగిలిన అభివృద్ధి చేస్తానని మంత్రి ప్రశాంత్ రెడ్డి అన్నారు. బాల్కొండ నియోజ కవర్గ బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మే ళనం కార్యక్ర మాలలో భాగంగా శుక్రవారం పోచంపాడ్ ఆర్పి ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ మెండోరా మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త ప్రతి ఇంటికి వెళ్లి కేసీఆర్ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేస్తే ప్రతిపక్షాలకు కనీసం డిపాజిట్లు కూడ రావని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే రోజుకు మూడు గంటల కరెంట్ ఉంటుంది. అదే బీఆర్ఎస్ మళ్ళీ అధికారంలోకి వస్తేనే 24 గంటల కరెంట్ ఉంటుందని అన్నారు. తెలంగాణ వచ్చాక కేసీఆర్ అధికారం పదేళ్ల కాలంలో మండలంలో 13000 మందికి ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో అభివృద్ధి ఫలాలు, సంక్షేమ పథకాలు అందాయని అన్నారు. ఇంత అభివృద్ధి జరిగినా ప్రతిపక్ష పార్టీలు అధికార పార్టీని విమర్శించడం విడ్డూరంగా ఉందని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు. ప్రతిపక్ష పార్టీ అని చూడకుండా అందరికి సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణలక్ష్మీ అన్ని విధాల పథకాలు అందించామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు గెలిపిస్తే ఇప్పుడున్న 2 వేల ఆసరా పెన్షన్ను 3 వేలు చేసి ప్రతి సంవత్సరం వెయ్యి రూపాయలు పెంచుతూ ఐదు ఏళ్ళలో 5 వేలు చేస్తామని, పెన్షన్ రాని మహిళలకు సౌభాగ్య లక్ష్మీ కింద 3వేలు, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆరోగ్య శ్రీ బీమా కింద 15 లక్షలు, రైతుబంధు ప్రతి సంవత్సరం పెంచుతూ... ఆఖరికి 16 వేలు చేస్తామని, కేసీఆర్ బీమా కింద భూమి లేని ప్రతి వ్యక్తికి 5 లక్షల బీమాను అందిస్తామని, రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందిస్తామని అన్నారు. మీ ఓట్లు డబ్బాల్లో పడగానే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అమలు కావని, వారిని నమ్మవద్దని, కర్ణాటక రాష్ట్రంతో సహా గతంలో వారు చేసింది శూన్యమని అన్నారు. అనంతరం సావెల్, మెండోరా, కొడిచర్ల, దుదిగాం గ్రామాలు యువత అధిక సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు సురేష్‌రెడ్డి, రాష్ట్ర రైతు నాయకులు కోటపాటి నర్సింహనాయుడు, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ వెల్ఫేర్ చైర్మన్ డా.మధు శేఖర్, ఎంపీపీ సుకన్య కమలాకర్, జెడ్పీటీసీ తలారి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఇక్కట్లు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలి

- కౌంటింగ్ సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్, సీపీ
- అధికారులకు పలు సూచనలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా ఓట్ల లెక్కింపు కేంద్రాలుగా వినియోగించనున్న నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల పాలిటెక్నిక్ కళాశాలలను శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవార్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిజామాబాద్ అర్బన్, రూరల్, బోధన్, ఆర్మూర్, బాల్కొండ, బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎంలను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ వంటి వాటికి అనువైన వసతులను పరిశీలన



ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్, సీపీ

జరిపారు. రవాణా, పార్కింగ్ సదుపాయాలతో పాటు, భద్రతాపరమైన అంశాలను నిశితంగా పరిశీలిస్తూ, అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా స్ట్రాంగ్ రూమ్ లు, కౌంటింగ్ హాల్ లలో వాటర్ లీకేజీలు లేకుండా చూసుకోవాలని, అగ్ని ప్రమాదాలు వంటి వాటికి ఆస్కారం లేకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, అన్ని చోట్ల విద్యుత్ వసతి, ఫ్యాన్లు, లైట్లు పని చేస్తున్నాయా లేదా అన్నది పక్కాగా నిర్ధారణ చేసుకోవాలని తన వెంట ఉన్న ఆర్ అండ్ బీ ఇంజినీర్లకు సూచించారు. అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు చేపట్టి యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయించాలని ఆదేశించారు. ఎలక్షన్ అబ్జర్వర్లు పరిశీలన నిమిత్తం వచ్చే సమయానికి మరమ్మతులు, ఆధునీకరణ పనులన్నీ పూర్తి చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట అదనపు డీసీపీలు జయరాం, గిరిరాజు, పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాల్స్ బి.నరేష్, శ్రీరాంకుమార్, ఎన్నికల విభాగం అధికారులు ఉన్నారు.

ఎన్నికల బృందాలు సమిష్టిగా పనిచేయాలి

-మొదటిపేజీ తరువాయి

ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమీషన్ కు రోజు వారి సమర్పించే నివేదికలతో పాటు వారు కోరిన విధంగా నివేదికలు ఎప్పటికప్పుడు ఇచ్చుటకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో నోడల్ అధికారులు కిషన్, సింహాచలం, సురేందర్ కుమార్, రాజు, బావయ్య, శ్రీనివాస్, శాంతికుమార్, ప్రవీణ్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ. మసూర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రింటింగ్ ప్రెస్ యాజమానులు దృష్టిసారించాలి

ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులు ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, 127 "ఎ" సెక్షన్ ప్రకారం ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలకు లోబడి రాజకీయ పార్టీల ప్రచార సామాగ్రి ముద్రణ పనులు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ కోరారు. ఎన్నికల నోటిఫికేషన్ తేదీ సమీపిస్తున్నందున వివిధ రాజకీయ పార్టీలు తమ పార్టీల ప్రచార సామాగ్రి ముద్రణకు ప్రింటింగ్ ప్రెస్‌లకు వస్తారని, అయితే అనుమతి పొందిన వాటిని మాత్రమే ముద్రించాలని శు క్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కలెక్టర్ స్పష్టం చేశారు. పార్టీలు తాము ప్రచురించవలసిన వివరాలకు సంబంధించిన మ్యాటర్ ను నిర్ణీత ప్రొఫార్మలలో సమర్పించాలని, అట్టి వాటిని ఎం.సి.ఎం.సి. కమిటీ పరిశీలించి 24 గంటలలోగా అనుమతించడం గాని, తిరస్కరించడం గాని చేస్తుందని తెలిపారు. పోస్టర్లు గాని, కరపత్రాలు గాని, ఇతర ప్రచార సామాగ్రి ముద్రించుటకు ముందుగా ఇద్దరు వ్యక్తులు తనకు పబ్లిషర్ తెలిసినట్లుగా ధృవీకరిస్తూ ఇచ్చిన డిక్లరేషన్ కాపి రెండు ప్రతాలను పబ్లిషర్ నుండి పొందిన పిదప మాత్రమే సదరు ప్రింటరు ముద్రణకు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రింటింగ్ ప్రెస్ యజమానులు ప్రచురించే ప్రచార సామాగ్రిపై ప్రింటింగ్ ప్రెస్ పేరు, చిరునామా, సెల్ నెంబర్, ప్రచురణల సంఖ్య, ప్రచురించే అభ్యర్థి పేరు, చిరునామా వివరాలు తప్పని సరిగా ప్రచురించాలని తెలిపారు. ముద్రితమైన ప్రచార సామాగ్రి ప్రతి వెంట ప్రింటర్ మెటీరియల్ డిక్లరేషన్‌తో పాటు సూచించిన ప్రొఫార్మాలో ముద్రించిన డాక్యుమెంట్ కాపీల సంఖ్య, సదరు ప్రింటింగ్ పనికి వసూలు చేసిన ధరకు సంబంధించిన వివరాలను జిల్లా ఎన్నికల అధికారికి, రిటర్నింగ్ అధికారులకు సమర్పించాలని సూచించారు. ప్రింటింగ్, పబ్లిషర్ పేరు లేకుండా, పోస్టర్లు, కరపత్రాలు,ఇతర ప్రచార బీసామాగ్రిని ముద్రించినా, నిర్దేశించిన సంఖ్యకు మించి ముద్రించినా ఎన్నికల ప్రవర్తనా నియమావళిలోని ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 127-ఏ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సుభాష్‌రెడ్డికి టికెట్ రాలేదని మనస్తాపం

- పెట్రోల్ పోసుకొని ఓ నాయకుడి హల్‌చల్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి



కాంగ్రెస్ పార్టీ నుంచి ఎల్లా రెడ్డి నియోజ కవర్గ టికెట్ వడ్డెపల్లి సుభాష్ రెడ్డికి కేటాయిం చక పోవడంతో తీవ్ర మనస్తా పానికి గురైన ఓ నాయకుడు.. ఒంటిపై పెట్రోల్ పోసుకొని హల్ చల్ చేశాడు. వివరాల్లోకి వెళ్తే.. ఎల్లారెడ్డి టికెట్ మదన్‌మోహన్‌కు కేటాయించ డంతో.. వడ్డెపల్లికి రాలేదని మనస్తాపానికి గురైన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాకేశ్.. శుక్రవారం ఎల్లారెడ్డిలో పెట్రోల్ ఒంటిపై పోసుకొని హల్‌చల్ సృష్టించాడు. ఎల్లారెడ్డి కాంగ్రెస్ మండల్ ప్రెసిడెంట్ జనార్దన్ రెడ్డి సముదాయించి పార్టీ కార్యాలయానికి తీసుకెళ్లారు.

ఎట్టకేలకు..

-మొదటిపేజీ తరువాయి

కాపులు బలమైన సామాజిక వర్గంగా ఉండడంతో ధర్మపురి సంజయ్, ఆకుల లలిత కాంగ్రెస్ పార్టీలో తీవ్రంగా పోటీపడుతున్నారు. పార్టీలో చేరే సందర్భంలోనూ ఆకుల లలితకు ఎన్నో అడ్డంకులు ఎదురైనప్పటికీ చివరికి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకొని తన పంతాన్ని నెగ్గించుకున్నారు.

ఇక ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి.. ఓటమి తర్వాత బీఆర్ఎస్‌ను వీడి బీజేపీలో చేరారు. గత కొద్ది రోజులుగా కాంగ్రెస్‌లో చేరబోతున్నట్టు ప్రచారం జరిగింది. ఎట్టకేలకు ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరికలు పెరుగుతుండటంతో టికెట్ కోసం ఆశావహుల్లో టెన్షన్ మొదలైంది. ఎవరికి వారు తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు.

రూరల్ భూపతిరెడ్డికే

-మొదటిపేజీ తరువాయి

మహేశ్‌కుమార్‌గౌడ్‌ను అధిష్టానం సముదాయించడంతో బరిలో నుంచి తప్పుకున్నట్టు సమాచారం. అయితే కామారెడ్డి నుంచి రేవంత్‌రెడ్డి పోటీ చేస్తే షబ్బీర్ అలీ నిజామాబాద్ అర్బన్ నుంచి బరిలో నిలిచే అవకాశాలున్నట్టు ప్రచారం కొనసాగుతోంది. ఈ విషయమై షబ్బీర్ అలీ ప్రెస్‌మీట్ పెట్టి మరి ఖండించారు. అదంతా బీఆర్ఎస్ దుష్ప్రచారమని, తానే కామారెడ్డి నుంచి బరిలో నిలుస్తున్నట్టు ప్రకటించడం గమనార్హం.

ఇక జుక్కల్ నుంచి మాజీ ఎమ్మెల్యే గంగారాంతో పాటు లక్ష్మీకాంత్‌రావు బరిలో నిలిచేందుకు ప్రయత్నం చేస్తున్నారు. బాన్సువాడలో 16 మంది అభ్యర్థులు ఇది వరకే దరఖాస్తు చేసుకోగా.. బాన్సువాడ నుంచి వడ్డెపల్లి సుభాష్‌రెడ్డిని బరిలో దింపే అవకాశాలున్నట్టు సమాచారం.

రైతన్నకష్టం దళారుల పాలు

-మొదటిపేజీ తరువాయి

ధాన్యం కొనుగోలు చేస్తుంది. ఈ యాసంగిలో ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తక్కువ ధరకు దళారులకు విక్రయించి నష్టపోతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో కష్టపడి పండించిన ధాన్యం దళారుల పాలు అవుతుంది, ధాన్యం కొనుగోలు చేసే వారు లేకపోవడంతో ఇదే అనువుగా దళారులు



ఆరబోసిన వరి ధాన్యం

క్వింటాల్‌కు రూ. 2200 ధరతో ప్రతి బస్తా కొనుగోలులో 3 నుంచి 5 కిలోల తరుగు తీస్తున్నారు. ఏమిటి ఇలా తరుగు తీస్తున్నారని ప్రశ్నిచే వారు కరువు అయ్యారు. రైతు కళ్లల్లో ఉన్న వరి ధాన్యం నింపెందుకు సంచులు లేక, కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాక పోవడంతో రైతులు నానా అవస్థలు పడుతున్నారు. నేటి వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు ఇప్పటికే లక్షల్లో పెట్టుబడులు పెట్టి వరి పంట పండించుకొని పంటలు అమ్ముకోవడానికి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాక, కొనే నాథుడే లేకపోవడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారని పేర్కొన్నారు. ఇకనైనా పాలకులు ప్రభుత్వాలు స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని వివిధ మండల రైతన్నలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ధాన్యం తీసుకోరు.. సంచులు ఇవ్వరు

దశరత్

తిమ్మాపూర్ రైతు



గత 20 రోజుల నుంచి ధాన్యం కోతలు ప్రారంభం అయ్యాయి. ధాన్యం నిల్వ చేసుకు నేందుకు బస్తాలు లేక కల్లాల్లోనే రాసులుగా నిల్వ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధి కార యంత్రాంగం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుకు అవసరమైన గొనె సంచులను పంపిణీ చేయాల్సిన యంత్రాంగం బాధ్యతారాహిత్యంగా వ్యవరిస్తుంది. గొనె సంచులులేక చాలా ఇబ్బందిగా ఉంది. ధాన్యం రోడ్లపై వేసి ఉంచడంతో కొనుగోలు చేసే వారు లేక దళారులను ఆశ్రయిస్తున్నాం. దళారులు తక్కువ ధర 3 కిలోల తరుగు తీస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు గొనె సంచులిచ్చి ధాన్యాన్ని కొనుగోలు చెయ్యాలి.

అభివృద్ధి చేశా.. ఇక నిర్ణయం మీదే

- ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర మంత్రి వేముల

నవతెలంగాణ-ముప్కాల్

బాల్కొండ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేశాను.. ఇక నిర్ణయం తీసుకొని గెలిపించుకోవాల్సిన బాధ్యత మీదేనని రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జీఎస్ఆర్ గార్డెన్ లో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ముప్కాల్ మండల కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం పార్టీ మండల అధ్యక్షులు ముస్కు భూమేశ్వర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. బాల్కొండ నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రివర్యులు వేముల ప్రశాంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

మండలంలో ఆలయాలు, మసీదులకు రూ. 3 కోట్లు, ఆయా కుల సంఘాలకు రూ.4 కోట్ల రూపాయలను మంజూరు చేశామన్నారు. సంక్షేమ పథకాల వల్లే రాష్ట్రంలో తిరిగి మళ్ళీ బీఆర్ఎస్ పార్టీ అధికారం కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

మండల కేంద్రంలో రూ. 65 లక్షల రూపాయలతో ప్రజా కల్యాణ మండపం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రూ. 5 వేల రూపాయలు గ్రామపంచాయతీ కార్యాలయంలో చెల్లించి ఎలాంటి కార్యక్రమాలైన నిర్వహించుకోవచ్చుని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు విని మోసపోవద్దని కార్యకర్తలకు సూచించారు. అంతకు ముందు రాజ్యసభ సభ్యులు మాజీ స్పీకర్ కే.ఆర్. సురేష్‌రెడ్డి మాట్లాడుతూ బాల్కొండ నియోజకవర్గ ఎమ్మెల్యేగా తిరిగి ప్రశాంత్ రెడ్డిని 75 వేల ఓట్ల భారీ మెజారిటీతో గెలిపొందెలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. బాల్కొండ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి పనుల్ని చూసి ఓటెయ్యాలని విజ్ఞప్తి చేశారు. ఆత్మీయ సమ్మేళనంలో రెండు వేల మందికి పైగా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమంలో కోటపాటి నర్సింహారెడ్డి, డీసీసీబీ వైస్ ఛైర్మన్ రమేష్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు భూమేశ్వర్ రెడ్డి, ఎంపీపీ సామ పద్మ-వెంకట్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు బద్దం నర్సవ్వ-నర్సారెడ్డి, సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్, వైస్ ఎంపీపీ ఆకుల చిన్న రాజన్న, ఆర్మూర్ మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బద్దం నర్సన్న, టౌన్ అధ్యక్షులు పెంటు గంగాధర్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, వేంపల్లి, రెంజర్ల సొసైటీ ఛైర్మన్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

కేసీఆర్‌కు రెడ్డిపేట గంగపుత్రుల మద్దతు


బీఆర్ఎస్ పార్టీలో చేరిన గంగపుత్రులు

నవతెలంగాణ-రామారెడ్డి

కామారెడ్డిలో కెసిఆర్ పోటీ చేస్తున్న నేపథ్యంలో కెసిఆర్‌కు మద్దతుగా మండలంలోని రెడ్డిపేట గంగపుత్రులు దాదాపు 300 మంది శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. కార్యక్రమంలో నాయకులు తిరుమల్‌రెడ్డి, పున్న రాజేశ్వరరావు, ఎంపీపీ దశరథ్ రెడ్డి, ప్రభాకర్ రావు, జిల్లా బాలయ్య, రాముడు హనుమాన్లు, గడ్డం చిన్న రవీందర్ రెడ్డి తదితరులున్నారు.

ఆయుర్వేదంపై అవగాహన

- ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం



ఆయుర్వేద శిబిరంలో పాల్గొన్న వైద్యులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ఆయుర్వేదం గురించి అవగాహన కల్పిస్తు, ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించామని వైద్యులు లలిత తెలిపారు. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్య శాల పడకల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించామని వైద్యులు లలిత తెలిపారు. ఈ సందర్భంగా దీర్ఘ కాలిక రోగాలు, రక్తపోటు, మధుమేహం, కీళ్ల నొప్పులు, స్త్రీలకు సంబంధించిన వ్యాధులకు, చర్మ రోగాలకు, అజీర్ణం, పక్షవాతం జ్వరాలకు, దగ్గు, జలుబు వంటి రోగాలకు చికిత్స చెసి ఉచితంగా ముందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సెక్రెటరీ హరీష్, ఫార్మసిస్టులు వరలక్ష్మి, నవనీత, శకుంతల, ఎస్ఎన్ఓ మహేందర్, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి


ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి

నవతెలంగాణ-బోధన్‌టౌన్

బీఆర్ఎస్ పార్టీతోనే బోధన్ అభివృద్ధి సాధ్యమవుతుందని బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమీర్ సతీమణి ఆయేషా ఫాతిమా అన్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని 8వ వార్డులో ఇంటింటికి ప్రచారం ప్రారంభించారు. గడపగడపకూ వెళుతూ కేసీఆర్ బీఆర్ఎస్ మేనిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరేలా కేసీఆర్ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రజల సహకారంతో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ సాధిస్తుందని, ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని ఆమె పేర్కొన్నారు. ఆమె వెంట కౌన్సిలర్ షంషున్నిసా బేగం, బీఆర్ఎస్ పార్టీ పట్టణ కోశాధికారి అశ్వాక్ అలీ, మైనారిటీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఎస్ఆర్‌ఐ బాబా, బీఆర్ఎస్ పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఆరీఫ్, పార్టీ 8వ వార్డు అధ్యక్షుడు మొహమ్మద్ అయూబ్, నాయకులు వసీం, ఈసా, ఎజాజ్, సమీ, ఫారూఖ్, నయీమ్ పటేల్, హస్సేన్, సలాం, జలీల్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

మరింత అభివృద్ధికోసం బీఆర్ఎస్‌ను గెలిపించాలి

- ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల 35, 36 డివిజన్లలో హమాల్ వాడి, నాందేవ్ వాడలో శుక్రవారం ఇంటింటికి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మొదట శ్రీ పాండురంగ విఠలేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ బిగాల మాట్లాడుతూ.. నిజామాబాద్ నగరం 10 సంవత్సరాల్లో ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణాన్ని పూర్తి చేశామని, ఉచితంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజి ప్రతి ఇంటికి కనెక్షన్ ఇవ్వడానికి ప్రతిపాదనలు పంపామని అన్నారు. ఎల్లమ్మగుట్ట రైల్వే కమాన్ వద్ద ఆర్‌యుబి నిర్మించి దీర్ఘకాలికంగా ఉన్న ట్రాఫిక్ సమస్యను తీర్చామని తెలిపారు. ప్రతి డివిజన్‌కి టియుఎఫ్ఐడిసి ద్వారా కోటి రూపాయలు మంజూరు చేసి రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు నిర్మించామని అన్నారు. చివరి మజిలీ ఘనంగా నిర్వహించేందుకు అధునిక సదుపాయాలతో వైకుంఠదామలు నిర్మించామని చెప్పారు. మరింత అభివృద్ధి కొరకు మరిన్ని సంక్షేమ పథకాలు అమలుకు కారు గుర్తుకి ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ సూదం రవి చందర్, నాయకులు సుజీత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, బొబ్బిలి మురళి, ధాత్రిక పరమేశ్వర్, ఎర్రం గంగాధర్, కరిపెరాజు తదితరులు పాల్గొన్నారు. నిజామాబాద్ నగరంలో బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జిలు, నాయకులు ఇంటింటికి తిరుగుతూ నగరంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో బి.ఆర్.ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే గణేష్ బిగాల నాయకత్వంలో నిజామాబాద్ నగరంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.


ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త

ప్రధానోపాధ్యాయుడికి సన్మానం


ప్రధానోపాధ్యాయుడిని సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పదోన్నతిపై వచ్చి నూతనంగా బాధ్యతలు చేపట్టిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పసుపుల సాయన్నను మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం సన్మానించారు. మండలంలోని ఉప్లూర్ గ్రామానికి చెందిన సాయన్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పదోన్నతి పొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి, అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నల్ల గణేష్ గుప్తా మాట్లాడుతూ.. గతంలో ఇదే పాఠశాలలో ఉపాధ్యాయులుగా ఉత్తమ సేవలు అందించి, మరల ఇదే పాఠశాలకు పదోన్నతిపై గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా బదిలీపై రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిమ్మ రాజేంద్ర ప్రసాద్, బుచ్చి మల్లయ్య, మారయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎంబీసీ సీఎం కోసం ఓటుహక్కు ద్వారా ఉద్యమించాలి

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సబ్బని లతకు బీఫామ్‌ను బీఎల్ఎఫ్ చైర్మన్ నల్ల సూర్య ప్రకాష్ శుక్రవారం అందజేశారు. ఎంసిపిఐయు అఖిల భారత ప్రధాన కార్యదర్శి మద్దికాల అశోక్ ఓంకార్, బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ పాల్గొన్నారు. ఓంకార్ భవన్ హైదరాబాద్‌లో జరిగిన బిఎల్ఎఫ్ ఎమ్మెల్యే అభ్యర్థుల సమావేశంలో నల్లా సూర్యప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బహుజన రాజ్యాధికారం లక్ష్యంగా ఏర్పడిన బిఎల్ఎఫ్ తెలంగాణ రాష్ట్రంలో బిసి ముఖ్యమంత్రి ముఖ్యంగా మోస్ట్ బ్యాక్ వర్డ్ క్లాసెస్ (ఎంబిసి) ముఖ్యమంత్రిని చేయడం కోసం ఓటు హక్కు ద్వారా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఎంసిపిఐయు అఖిల భారత ప్రధాన కార్యదర్శి మద్దికాల అశోక్ ఓంకార్ మాట్లాడుతూ

కేంద్రంలో మోదీ బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్లనే పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల వల్ల ప్రజలు ఆర్థిక దాడిని ఎదుర్కొంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో బహుజన లెఫ్ట్ ఫ్రంట్-బిఎల్ఎఫ్ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని కోరారు.



నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సబ్బని లతకు బీఫాం అందజేత

కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేత


చెక్కులు అందజేస్తున్న తహసీల్దార్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కలీం కల్యాణ లక్ష్మీ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. మండలంలోని ఏడుగురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, జూనియర్ అసిస్టెంట్ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

మరోసారి ఆశీర్వదించండి
మరింత అభివృద్ధి చేస్తా

• ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త

నవతెలంగాణ-కంఠేశ్వర్

ముదిరాజులకూ నగరంలో ముదిరాజ్ కమ్యూనిటీ హాల్‌లో నిర్మాణానికి కోటి రూపాయల 20 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందని, 50 లక్షల రూపాయలతో ముదిరాజుల కుల దైవం పెద్దమ్మతల్లి ఆలయం నిర్మాణం కోసం ఇవ్వడం జరిగిందని, జండా బాలాజీ ఆలయం చైర్మన్ జాలిగం గోపాల్‌ను నియమించామని, పదవుల్లో ముదిరాజులకు చోటు ఉందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా తెలిపారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే గణేష్ బిగాల వినాయక్ నగర్ లోని విజయ లక్ష్మి గార్డెన్స్ లో ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా మాట్లాడుతూ.. మరోసారి ఆశీర్వదించండి పెద్దమ్మ తల్లి దీవెనలతో మరింత పట్టుదలతో పనిచేస్తానని మాటిస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, కార్పొరేటర్లు వెల్డింగ్ నారాయణ, మాజీ కార్పొరేటర్ జాలిగం గోపాల్, శివకుమార్, మాధవ్ రావు, యాదగిరి, మధుసూదన్, అనిల్, బాలరాజు, శ్రీనివాస్,రాజయ్య, కిషన్, హనుమాండ్లు, మురళి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి



నిజామాబాద్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వ్యవసాయాధికారి



ధర్పల్లిలో....



జక్రాన్‌పల్లిలో...

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ/ధర్పల్లి/జక్రాన్‌పల్లి

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని మండల వ్యవసాయాధికారి హీరా జాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని పాల్దా సహకార సంఘం పరిధిలోని పాల్దా, కొండూరు, తిర్మన్‌పల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఏగ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాకు రూ.2203, బీ గ్రేడ్ ధాన్యానికి రూ. 2183 మద్దతు ధర ఉందని తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. గన్నీ బ్యాగుల, లారీల కొరత లేకుండా ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. రైతులు తమ ధాన్యాన్ని కేంద్రాల్లోకి తరలించి పూర్తి స్థాయిలో వరి ఆరబెట్టి, చెన్ని పట్టి తూకం వేయించాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి.జ్ఞానేశ్వర్ రెడ్డి , సొసైటి కార్యదర్శి రాకేష్, సొసైటి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ధర్పల్లి: వరి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తీసుకు వచ్చే రైతులకు తగిన సౌకర్యాలు కల్పించాలని మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన ధర్పల్లి సొసైటి పరిధిలోని డిబి తండా, దుబ్బాక, ధర్పల్లి, ఇంద్రనగర్ తండాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనువెంటనే సీరియల్ ప్రకారం కాంటా లువేసి సమస్యలు లేకుండా చూడాలని అన్నారు. నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమదృష్టికి తెచ్చినట్లైతే ఉన్నత అధికారులకు సంప్రదించి తక్షణమే పరిష్కరిస్తామని అన్నారు. గన్ని బ్యాగులు, లారీల కొరత లేకుండా ఎప్పటికప్పుడు వరి రైసుమిల్లర్లకు చేర్చేవిధంగా ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సొసైటి కార్యదర్శి సంతోష్ రెడ్డి, ఏఈఓ లక్ష్మీప్రసన్న, రైతులు కోటి శేఖర్ రెడ్డి, సుధాకర్, రాజలింగం, రాజన్న, మాలావత్ రమేష్, తులసీరామ్, గోవింద్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు పొందాలని మండల వ్యవసాయ అధికారి దేవిక అన్నారు. శుక్రవారం మండలంలోని అర్గుల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని జక్రాన్‌పల్లి, అర్గుల్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ బ్రహ్మానందం, సింగిల్ విండో కార్యదర్శి తిరుపతిరెడ్డి, సాగర్, రైతులు పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకూ సమ ప్రాధాన్యం

• సబ్సిడీపై గొర్రెల పంపిణీతో ఉపాధికి ఊతం

• ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కేసీఆర్ ప్రభుత్వం అన్ని వర్గాలకూ సమ ప్రాధాన్యం ఇస్తుందని, ఇదే కెసిఆర్ లక్ష్యం అని, లక్ష్మీ పుత్రులు గొల్ల కురుమ యాదవులు లోని, వారందరిని ఆదుకోవడానికి సబ్సిడీపై గొర్రెల పంపిణీతో వారందరికీ ఉపాధికి ఊతం ఇచ్చిందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. శుక్రవారం డిచ్ పల్లి మండలంలోని నడ్పల్లి శివారులో ఉన్న జి కన్వెన్షన్ ఫంక్షన్‌హాలులో నిజామాబాద్ జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు మహిపాల్ యాదవ్ అధ్యక్షతన రూరల్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా యాదవ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ హాజరై మాట్లాడారు. గొల్ల కుర్మలు ఆర్థికంగా వద్ధి చెందాలనే ఉద్దేశంతో సబ్సిడీపై గొర్రెల పంపిణీ కార్యక్రమానికి సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడక ముందు, కుల వత్తులను పట్టించుకున్న నాధుడే లేడని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి వచ్చాక విడుతల వారీగా ఆసరా పింఛన్లు రూ.5వేలకు పెంచుతామన్నారు. సంక్షేమం, అభివద్ధి చూసి మరోసారి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ విజి గంగాధర్ గౌడ్, జిల్లా యువ నాయకులు జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు ధర్పల్లి జడ్పీటిసి బాజిరెడ్డి జగన్మోహన్, ఉమ్మడి జిల్లాల డిసిఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, యాదవ సంఘం అధ్యక్షులు మహిపాల్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సర్వయ్య, బీఆర్ఎస్ పార్టీ యాదవ సంఘం కార్యవర్గ సభ్యులు రాజారామ్ యాదవ్, బీసీ నాయకులు నరాల సుధాకర్ రావు, ప్రధాన కార్యదర్శి లింగం యాదవ్, మాజీ ఎంపీడీవో ఆంజనేయులు యాదవ్, సర్పంచులు ఉపసర్పంచులు ఎంపిటిసిలు, యాదవులు పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జి ఎంఈఓకు సన్మానం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల ఇన్చార్జి ఎంఈఓ శ్రీనివాసును తొర్లికొండ జిల్లా పరిషత్ పాఠశాలలో పాఠశాల కమిటీ చైర్మన్, ప్రజాప్రతినిధులు శాలువాతో సన్మానించారు. జక్రాన్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి తొర్లికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీపై రావడంతో శుక్రవారం శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ సురేష్, ఎంపిటిసి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు కాంగ్రెస్ పార్టీ

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం రోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు గడపగడపకూ ప్రచారం నిర్వహించారు. పార్టీ మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీ కార్డులతో కూడిన కరపత్రాలను పంచుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటెయ్యాలని కోరారు. ఈ సందర్భంగా వేంపల్లి గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కార్యకర్తలు గడపగడపకు ప్రచారం చేపట్టారు. మరోవైపు కొత్తపల్లి, నాగంపేట్, రెంజర్ల, నల్లూరు, వెంచిర్యాల గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే

నవతెలంగాణ - మాక్లూర్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ప్రతి తండాను గ్రామ పంచాయతీలు మార్చిన ఘనత కేసీఆర్ దేనని ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కిందితాండ, సింగంపల్లి తండాలో ప్రజా ఆశీర్వాద యాత్రను ఎమ్మెల్యే జీవన్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా తండాలను గత ప్రభుత్వాలు గుర్తించలేదని, ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్తించి తాండాలను గ్రామ పంచాయతీలు మార్చారని అన్నారు. తండాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు, నిర్మించామన్నారు. ఇదివరకు బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివద్ధిని, పథకాలను, మ్యానిఫెస్టోను వివరించారు. మరో సారి తనను గెలిపిస్తే మరింత అభివద్ధి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు పద్మ, రాథోడ్ గంగాధర్, ఎంపిపి మస్త ప్రభాకర్, ఎంపిటిసి మీరాబాయి, జీవనన్న యువసేన అధ్యక్షులు రంజిత్, ఆమ్రాద్ సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ రమణారావు, రజినీష్, రాజేశ్వర్ గౌడ్, మేడిద గంగాధర్, సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల్లో విజయభేరి ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-ఆర్మూర్

నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వినయ్ రెడ్డి శుక్రవారం ఆలూరు మండలంలోని గగ్గుపల్లి, ఆలూరులో విజయభేరి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రజలతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే గుత్ప ఎత్తిపోతల పథకం ద్వారా ఈ గ్రామాలు సస్యశ్యామలం అయి రైతులు ప్రజలు ఆర్థికంగా అభివద్ధి చెందారని అన్నారు. నాయకుల చేతకాని తనమ్ వల్ల ఆలూరు మండలం ఏర్పాటులో జాప్యం అయిందని, మండల కేంద్రానికి కావలసిన సౌకర్యాలు కల్పించటంలో ఎమ్మెల్యే విఫలం అయ్యాడని అన్నారు. ఒక్క గ్రామంలో కూడ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కాని, ఇళ్ల స్థలలు కాని ఇవ్వలేదని అన్నారు. ధ్యానంలో కడతా పేరు మీద ఎంఎల్ఏ కమిషన్లు దండుకున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ వడ్లకు 500 బోనస్ ఇస్తుంది అని అన్నారు. కల్లెడ సర్పంచ్‌ని వారి



ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి వినయ్‌రెడ్డి

కుటుంబంపై ఎలా కక్ష సాధించాడో చూశామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని, కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాల్ల సాయిరెడ్డి, డేగ పోశెట్టి, కోలా వెంకటేష్, విట్టం జీవన్, ముక్కెర విజయ్, మల్లరెడ్డి, ముత్యం, ఉదయ్, ధర్మపురి, నవనీత్, శ్రీకాంత్, వినోద్, మురళి, శ్రీనివాస్, రవికాంత్ రెడ్డి, జిమ్మి రవి, అబ్దుల్ ఫాయిమ్, అబ్దుల్ బారి, మధు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కిట్స్ పంపిణీ

నవతెలంగాణ-ఆర్మూర్

కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌లో భాగంగా సర్వీస్ నౌ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, హైదరాబాద్ వారు స్థాపించిన "యూత్ ఫర్ సేవ" స్వచ్ఛంద సంస్థ ద్వారా ఇస్సపల్లి గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్కూల్ కిట్స్ పంపిణీ చేశారు. మండల విద్యాధికారి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ గంగారాం ఆధ్వర్యంలో శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రోజా మాట్లాడుతూ భవిష్యత్తులో గ్రామంలోని పాఠశాల అభివద్ధికై తమ సంస్థ ద్వారా తోడ్పాటు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సేవా సంస్థ ప్రతినిధులు స్వరూప , హరీష్ , ఉన్నత ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈసందర్భంగా సంస్థవారిని ఘనంగా సన్మానించారు.

నలంద పాఠశాలలో రక్తదాన శిబిరం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నలంద పాఠశాలలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం శుక్రవారం ఏర్పాటు చేసిన పాఠశాల యజమానులు మురళీ కృష్ణ తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఇందులో 28 యూనిట్ల రక్తం సేకరించారు. 8, 9 ,10 తరగతుల విద్యార్థులకు అత్యవసర పరిస్థితుల్లో ఇతరుల ప్రాణాలు ఎలా కాపాడాలో డా.శ్రీశైలం సీపీఆర్ ద్వారా తెలిపారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ బుస్స ఆంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రాజశేఖర్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మావతి, కమిటీ మెంబెర్ నేహ పాల్గొన్నారు.

విద్యారంగం, నిరుద్యోగంపై చిత్తశుద్ధిలేని ప్రభుత్వాలను ఓడించండి

- పిడిఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్

నవతెలంగాణ-ఆర్మూర్

విద్యారంగం, నిరుద్యోగంపై చిత్తశుద్ధి లేని బీఅర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలను ఓడించాలని పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ అన్నారు. నిరుద్యోగులు, విద్యార్థులను మోసం చేసిన పార్టీలను అడుగడుగునా నిలదీయలని నిరుద్యోగులు, విద్యార్థులకు పిలుపునిచ్చారు. పట్టణంలోని కుమార్ నారాయణ్ భవన్ లో శుక్రవారం నిర్వహించిన డివిజన్ ముఖ్యుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకుండా, రెండవ దఫాలో ఒక్క టీచర్, లెక్చరర్ పోస్టులు భర్తీ చేయనందుకు ఓటు వేయాలా అని వారు ప్రశ్నించారు.యూనివర్సిటీల నుండి ప్రభుత్వ పాఠశాలల వరకు ఒక్క పోస్టు కూడా భర్తీ చేయకుండా నిరుద్యోగి ప్రవళిక హత్మహత్యను తప్పుదోవ పట్టిస్తు, రాష్ట్ర ప్రభుత్వం తప్పును వేరే వారిపై నెపం మోపి నిరుద్యోగులపై అభాండాలు వేసిన దుర్మార్గపు ప్రభుత్వం అని వారు విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా కుట్రపూరితంగా జ్యాప్యం చేస్తున్న కేసీఆర్, గ్రూప్-1 పేపర్ లికేజీ రెండవ సారి కూడా నిర్వహణ సరిగ్గా లేక వాయిదా వేయడం, గ్రూప్ -2 రెండు సార్లు వాయిదా వేయడం, డీఎస్సిలో తక్కువ ఉద్యోగాలతో మోసం చేయడం ఇట్లా అనేక అంశాల్లో ప్రభుత్వ మోసం చేసిందన్నారు. మరోసారి బీఆర్ఎస్ పార్టీ మేనిపెస్టోలో విద్యారంగం, నిరుద్యోగుల అంశం ఊసే లేకపోవడం కెసిఆర్‌కు విద్య, ఉపాధి, నిరుద్యోలపై కపటప్రేమ బయటపడిందని వారు దుయ్యబట్టారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఇంజనీరింగ్, ప్రతి నియోజకవర్గ కేంద్రాల్లో పాలిటెక్నిక్ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయకుండా విద్యారంగం పట్ల కపట ప్రేమ ఒలకబోసారన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు కాలేని, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించలే, శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాల భవనాల నిర్మాణాల ఊసే లేదని తెలిపారు. మూడున్నర ఏండ్ల నుండి రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం పేరుతో మత చాందస భావాలను పాఠ్యపుస్తకాల్లో చొప్పించి విద్యారంగాన్ని విధ్వంసం చేస్తుంటే అడ్డుకోసం చేతకాని ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని విమర్శించారు. ఓట్లు అభ్యర్థించే పార్టీలు తెలంగాణ విద్యారంగాన్ని ఎలా అభివద్ధి చేస్తారో వారి మ్యానిఫెస్టోలో పెట్టాలన్నారు. గెలిచిన పార్టీలు వాటిని అమలు చేసే దిశగా విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో 30శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు నరేందర్, జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ సహయ కార్యదర్శులు దుర్గా ప్రసాద్ నాయకులు మహేష్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆజాద్

పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలన

నవతెలంగాణ-బాల్కొండ

బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల అధికారి, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ చిత్ర మిశ్రా ఇటీవల మండల పరిధిలోని పలు గ్రామాల పోలింగ్ స్టేషన్ లను సందర్శించి ఓటరులకు పోలింగ్ బూత్‌లతో సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈమేరకు శుక్రవారం ఎంపీడీవో సంతోష్ కుమార్ పలు పోలింగ్ స్టేషన్ లను సందర్శించి కనీస సౌకర్యాల ఏర్పాట్లను పరిశీలించారు. ఆయనవెంట ఎంఈఓ బట్టు రాజేశ్వర్, ఎంపీవో వెంకటేశ్వర్లు, గ్రామ కార్యదర్శి రజినీకాంత్ రెడ్డి, కారోబార్ రాజు తదితరులు ఉన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీడీవో

జీవన్‌రెడ్డికి ఓటమి భయం పట్టుకుంది

- ఆర్మూర్ కాంగ్రెస్ అభ్యర్థి వినయ్‌రెడ్డి



ప్రచారం చేస్తున్న వినయ్‌రెడ్డి

నవతెలంగాణ-మాక్లూర్

ప్రస్తుత ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ఓటమి భయం పట్టుకుందని ఆర్మూర్ కాంగ్రెస్ అభ్యర్థి పొద్దుటూరి వినయ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అలూర్ మండలంలోని డీకంపల్లి, కల్లేడ గ్రామాల్లో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామలలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివద్ధి తప్ప బీఅర్ఎస్ పార్టీ, జీవన్ రెడ్డి చేసిందేమీ లేదన్నారు. ఒకవేళ అభివద్ధి చేస్తే కుక్కర్లు, చీరలు పంచుడెందుకని ఓటమి భయంతోనే ప్రజలను ప్రలోభ పెడ్తున్నారని తెలిపారు. రెండు సార్లు బీఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చారు.. ఒక్కసారి నాకు అవకాశం ఇవ్వండి.. ఇందిరమ్మ చేసిన అభివద్ధి మళ్ళీ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రచారంలో అనన్య, మండల అధ్యక్షులు రవి ప్రకాష్, బ్లాక్ అధ్యక్షులు ఎస్.వెంకటేశ్వర్ రావు, జిల్లా పంచాయతీ రాజ్ సంఘటన అధ్యక్షులు అనుగంటి గంగాధర్ గౌడ్, జిల్లా నాయకులు డేగ పోషెట్టీ, కంటాజీ రాజేశ్వర్, మాజీ సర్పంచ్ రాజేందర్, మైనార్టీ మండల అధ్యక్షులు ఆలిమ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు పీర్ సింగ్, మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తకు పరామర్శ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

బీఆర్ఎస్ కార్యకర్తను టిడిపి అధ్యక్షులు యదాగౌడ్ పరామర్శించారు. గుత్ప గ్రామంలో గుడివద్ద జీవన్‌రెడ్డి నిర్వహించిన ఆశీర్వాద సభకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త మధు గౌడ్ తన సమస్యలు చెప్పుకుందామని వెళ్లారన్నారు. ఎంత పిలిచినా ఎమ్మెల్యే పట్టించుకోకుండా వెళ్ళిపోయాడని తెలిపాం న్నారు. దీంతో కార్యకర్త మనస్థాపానికి గురై ఆదే గుడి నుండి దూకడంతో చేతికి, కాళ్ళకు గాయాలయ్యాయని ఆరోపించారు. బీఆర్ఎస్ కార్యకర్త మధు గౌడ్ నిజామాబాద్‌లోని మనోరమ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నా రని తెలిపారు. ఇప్పటివరకు బిఆర్ఎస్ నాయకులు ఎవరూ వచ్చి పరామర్శించలేదని మధు గౌడ్ అన్నారని చెప్పారు. బిఆర్ఎస్‌లో కార్యకర్తకే ఇలా ఉంటే, ప్రజానికానికి ఏ విధంగా సేవ చేస్తారని యాదాగౌడ్ ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో కల్లెడ గంగాధర్, అంబిక సత్యనారాయణ, బొబ్బ నరసింహ, లవంగ రాజు, రాజేశ్వర్ పాల్గొన్నారు.

కురుమ, గొల్ల ఆత్మీయ సమ్మేళనంలో నాయకులు

నవతెలంగాణ-మోపాల్

డిచ్‌పల్లిలో శుక్రవారం జరిగిన కురుమ, గొల్ల ఆత్మీయ సమ్మేళనానికి తరలివెళ్లినట్టు నిజామాబాద్ రూరల్ ఎస్సీ సెల్ కన్వీనర్ కెంపు భూమయ్య తెలిపారు. కేసీఆర్, బాజిరెడ్డి గోవర్ధన్ దయవల్ల రూరల్ నియోజకవర్గంలో చాలామందికి సబ్సిడీపై గొర్రెలు పంపిణీ చేశారని తెలిపారు. బాజిరెడ్డి గోవర్ధన్‌కి గజమాలతో సత్కరించి ఆయనకు గొర్రెపిల్లను బహుమానంగా అందించారు.

ఆర్గానిక్ మేళాకు రైతులు తరలి రావాలి

నవతెలంగాణ-మోపాల్

నిజామాబాద్ నగరంలోని ఖలీల్‌వాడిలో గల రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో శని, ఆదివారం జరిగే తెలంగాణ ఆర్గానిక్ మేళాకు రైతులందరూ తరలిరావాలని పీఆర్ఓ సాయినాథ్ శుక్రవారం తెలిపారు. ఈ మేళా సాయి వెజిటెబుల్స్, నాబార్డ్ వారి ఆధ్వర్యంలో జరుగుతుందని పేర్కొన్నారు. కేవలం ఆర్గానిక్ వైపు మళ్ళించడానికి వివిధ రకాల స్టాళ్లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

బాల్కొండ నియోజకవర్గంలోని రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామ పరిధిలోని బుగ్గారం తాండ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ మానాల గ్రామ శాఖ అధ్యక్షులు జలపతి రవీందర్, అబ్దుల్లా, రాజిరెడ్డి, పలువురు నాయకులు ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల కేంద్రానికి చెందిన సిక్కు యువకులు సిరిగురు గోవింద్, దియా సింగ్, భరత్, శ్యామ్, దిలీప్ ఆధ్వర్యంలో 50 మంది కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. మండలంలోని అమీర్ నగర్ గ్రామానికి చెందిన యువకులు ఎండి అఖిల్, శివసారం నరేష్ ఆధ్వర్యంలో 50 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన పలువురు నాయకులు మాట్లాడుతూ.. ప్రజలు కాంగ్రెస్ పార్టీని, ముత్యాల సునీల్ కుమార్‌ను గెలిపించాలని ధృఢ నిశ్చయంతో ఉన్నారన్నారు. సునీల్ కుమార్ గెలుపును ఆపడం ఎవరివల్లా కాదని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమవుతుం దన్నారు. ప్రజలు తనకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యకర్తలు ప్రజలకు కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలను, మ్యానిఫెస్టోను వివరిస్తూ విస్తతంగా ప్రచారం చేయాలన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



సునీల్‌కుమార్ సమక్షంలో పార్టీలో చేరిన యువకులు

భారత్ జాగృతి గ్రామ కన్వీనర్ల నియామకం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి మండల జాగృతి గ్రామ కమిటీలను నిజామాబాద్‌రూరల్ నియోజకవర్గ కన్వీనర్ మల్లెల సాయిచరణ్, యువజన విభాగ కన్వీనర్ సంతోష్ నాయక్, యువజన విభాగ కో-కన్వీనర్ విక్కి, జాగతి సీనియర్ నాయకులు గంగాధర్‌గౌడ్ ముఖ్య అతిథులుగా ఇందల్వాయి మండల కన్వీనర్ మహిపాల్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ కన్వీనర్లను ఉప కన్వీనర్లను శుక్రవారం నియమించారు. తిర్మన్‌పల్లి గ్రామ కన్వీనర్ బి.రాకేష్, కన్వీనర్ సలీమ్, తిరంగపేట్ గ్రామకన్వీనర్ శివకుమార్, కో కన్వీనర్ సందీప్, గండితండా గ్రామ కన్వీనర్‌గా కె రాజు, వెంగల్ పాడ్ గ్రామ కన్వీనర్‌గా ఎల్. వినోద్, కో కన్వినర్‌గా సుధాకర్, మెగ్యానాయక్ తండా కన్వీనర్‌గా డి. రమేష్ నాయక్, దేవి తండా గ్రామ కన్వీనర్‌గా బాధవత్ ప్రకాష్, గంగారాం తండా గ్రామ కన్వీనర్‌గా అశోక్, గన్నారం గ్రామ కన్వీనర్‌గా వడ్ల కిషన్, కో కన్వీనర్‌గా కాటికే రాజు, డొంకల్ తండా గ్రామ కన్వినర్‌గా ప్రవీణ్, ఇందల్వాయి గ్రామ కన్వీనర్‌గా ఎం గంగాధర్‌ను నియమించారు. కార్యక్రమంలో జాగతి కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం

- హాజరుకానున్న మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

నవతెలంగాణ-బాల్కొండ

మండల బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం శనివారం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి హాజరవుతున్నారని అన్నారు. మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘంలో మధ్యాహ్నం ఒంటి గంటకు కార్యకర్తలతో సమావేశం ఉంటుందన్నారు. మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొంటారని తెలిపారు.

గడప గడపకు ప్రచారం

నవతెలంగాణ-నందిపేట్

మండలంలోని ఐలాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటెయ్యాలని ప్రచారం చేపట్టారు. ఎన్నికల్లో గెలుపొందిన తర్వాత కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టో ద్వారా అందించే మరిన్ని సంక్షేమ పథకాల గురించి ఓటర్లకు వారు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ వాకిడి సంతోష్ రెడ్డి, వైస్ ఎంపిపి గొజ్జి దేవేందర్, ఐలాపూర్ సొసైటీ చైర్మన్ మీసాల సుదర్శన్, మండల అధ్యక్షుడు మచ్చర్ల సాగర్, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వెల్మల్ రాజన్న, కోఆప్షన్ మెంబర్ సయ్యద్ ఉస్సేన్, ఎంపిటిసిలు, బీఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు

నవతెలంగాణ-భీంగల్

మండలంలోని కారేపల్లి గ్రామానికి చెందిన 50 మంది యువకులు బాదావత్ శ్రీనివాస్ గణేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముత్యాల సునీల్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ఆవశ్యకతను ప్రజల్లోకి తీసుకెళ్లి ముత్యాల సునీల్ రెడ్డి గెలుపునకు నిరంతరం కృషి చేస్తామని పార్టీలో చేరిన వారు ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

దళిత ఆత్మీయ సమ్మేళనానికి తరలిరావాలి

నవతెలంగాణ-మోపాల్

డిచ్‌పల్లి జి కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం జరిగే దళిత ఆత్మీయ సమ్మేళనానికి నియోజకవర్గంలో ఉన్న దళిత సోదరులందరూ బాజిరెడ్డి గోవర్ధన్ కు మద్దతుగా రావాలని రూరల్ ఎస్సీ నియోజకవర్గ కన్వీనర్ కంజర్ భూమయ్య శుక్రవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన ఈ 30 రోజులు పని చేసి బాజిరెడ్డి గోవర్ధన్ గెలిపించాలని కోరారు.

జవహార్‌లాల్ నవోదయ పాఠశాలలో ప్రవేశ పరీక్షకోసం దరఖాస్తులు చేసుకోవాలి

నవతెలంగాణ-నిజాంసాగర్

మండలంలోని నవోదయ పాఠశాలలో 9వ, 11వ తరగతిలో వచ్చే అకాడమిక్ ఇయర్‌కి ప్రవేశ పరీక్షల కొరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సత్యవతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వ ప్రయివేట్ గుర్తింపు పొందిన పాఠశాల విద్యార్థులు అర్హతని ఆమె తెలిపారు. ఈనెల 31 చివరి తేదీ అని ఆలోపు దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత


ఆర్థిక సహాయం అందజేస్తున్న బిక్కాజి బలవంతరావు

నవతెలంగాణ-రాజంపేట్

మండలంలోని తలమడ్ల గ్రామానికి చెందిన మేరే రాములు ఆరోగ్యం క్షీణించి అకాల మరణం చెందడంతో వారి కుటుంబ అవసరాల నిమిత్తం శుక్రవారం గంప గోవర్ధన్ రూ.పదివేల ఆర్థిక సహాయాన్ని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బిక్కాజి బలవంతరావు చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బలవంతరావు మాటాడుతూ.. ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు గంప గోవర్ధన్ ఆపన్న హస్తంగా నిలుస్తారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి రాజు, సీనియర్ నాయకులు కమలాకర్‌రావు, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నమూన్ల రాజలింగం, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈలేగావ్ దర్గాను దర్శించుకున్న ఎమ్మెల్యే


దర్గావద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే హనుమంతు షిండే

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ ఉమ్మడి మండలంలోని నూతనంగా ఏర్పడిన డోంగ్లి మండలంలో గల ఈలేగావ్ గ్రామంలోని దర్గాను జుక్కల్ ఎమ్మెల్యే హనుమంతు షిండే శుక్రవారం దర్శించుకున్నారు. ఆ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో నిర్వహించగా.. దర్గా సందర్శించి దర్శించుకున్నారు. అనంతరం గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయన వెంట ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం


ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించినట్టు ఆ పార్టీ మండల అధ్యక్షుడు దివిటి రమేష్ తెలిపారు. అయ్యపల్లి గ్రామ సమీపంలోని ప్రభు స్వామి ఆలయం వద్ద ముందస్తుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే జాజాల సురేందర్ రెండోసారి గెలవాలని మొక్కులు తీసుకున్నారు. అనంతరం అయ్యపల్లి, శెట్టిపల్లి గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, వృద్ధులకు మహిళలకు రైతులకు వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. ఇంటింటా ప్రచారానికి ప్రజలు ముందుకొచ్చి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేయడానికి స్వచ్ఛందంగా ప్రజలు ముందుకొస్తున్నారని ఆయన అన్నారు. ఆసరా పెన్షన్, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతుబీమా, బీసీ కార్పొరేషన్, మైనార్టీ కార్పొరేషన్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి అందజేశారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఒంటరి సిద్ధారెడ్డి, సర్పంచులు పద్మ గంగారెడ్డి, గుడాల శివమ్మ, శంకరప్ప, నర్సింలు, సక్రు, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నరహరి, యూత్ మండల అధ్యక్షులు నరేష్, మండల అధ్యక్షులు యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాల ఘనత బీఆర్ఎస్‌దే

- బోధన్ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమీర్


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్

నవతెలంగాణ-రెంజల్

గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీ ప్రజా సంక్షేమ ఫలాలను అందించిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కిందని బోధన్ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ స్పష్టం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని సానియా గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బోధన్ నియోజకవర్గంలో ప్రభుత్వ సంక్షేమ ఫలాలతో పాటు, తన కుటుంబం ట్రస్ట్ వెల్ఫేర్ ద్వారా నిరుపేదలకు ఆర్థిక సహాయాన్ని అందించినట్టు తెలిపారు. బోధన్ నియోజకవర్గ ప్రజలు తనను కడుపులో పెట్టుకొని, తిరిగి మూడవసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కోరారు. రెంజల్ మండలంలో 17 గ్రామ పంచాయతీల పరిధిలోని యువత, మహిళలు అత్యధిక సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ కండువాను కప్పుకున్నారని ఆయన పేర్కొన్నారు. గత 70 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేయని అభివృద్ధిని, కేవలం 10 సంవత్సరాల్లో బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి చేసిందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు భూమారెడ్డి, సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు వికార్‌పాషా, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రఫీక్, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు కాశం సాయిలు, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షులు ఎమ్మెస్ రమేష్ కుమార్, గంగాధర్‌గౌడ్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు హాజీ ఖాన్, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ గెలుపు

- మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి
- కాంగ్రెస్‌లో చేరికలు


మాట్లాడుతున్న మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-బోధన్‌టౌన్

ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ గెలుపు ఖాయమని మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని రాకాసిపేట్‌లో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 10,11,12 వార్డుల నుంచి 50 మంది కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో చేరారు. అలాగే బోధన్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంపల్లి ఎల్లమయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. 6 గ్యారంటీలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపిస్తాయని అన్నారు. 10 సంవత్సరాలు గడుస్తున్నా ప్రతి పని మాత్రం కుంటుపడిందని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా మేలుకొని బోధన్ నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ పట్టణ అధ్యక్షులు పాషా, శరత్ రెడ్డి, చారి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి ప్రజాసంక్షేమ పథకాలు

- ఎంపీపీ దశరథ్ రెడ్డి


మాట్లాడుతున్న ఎంపీపీ దశరథ్‌రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఇంటికి చేరాయని ఎంపీపీ నారె డ్డి దశరథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రంగు రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కెసిఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని, పింఛన్లను పెంచి వృద్ధులను, వికలాంగులను ఆదుకున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, ఎల్లారెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి జాజాల సురేందర్‌ను కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయ కులు సత్యం రావు, ముకుంద రావు, నారాయణరెడ్డి, రవీంద్రావు, జంగం లింగం, రాజేం దర్, దండ బోయిన సంజీవ్, ఆయా గ్రామా నాయకులు, కార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- డీపీఎంలు


సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

నవతెలంగాణ-సదాశివపగర్

మహిళలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక అభివృద్ధి సాధించాలని డీపీఎంలు సుధాకర్, సురేష్ కుమార్, వకుల అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఐకేపీ ఏపీఎం రాజారెడ్డి ఆధ్వర్యంలో మహిళ సమైక్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి మహిళ మహిళ సంఘాలు కీలకపాత్ర పోషించాలని కోరారు. రుణాల రికవరీపై మహిళలు దృష్టి సారించాలని కోరారు. డాక్టర్ అస్మా అఫ్షిన్ మాట్లాడుతూ.. మహిళలు వ్యక్తిగత శుభ్రత పాటించాలని అన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంటే రోగాలు మన దరిచేరవని తెలిపారు. కార్యక్రమంలో సదాశివనగర్, మహిళ సమైక్య మండల అధ్యక్షురాలు శోభ, సీసీలు అంజయ్య, రాములు, లింగం, కృష్ణ అంజలి, సౌజన్య, నరేందర్‌రెడ్డి సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్

నవతెలంగాణ-సదాశివపగర్

మండలంలోని పద్మాజివాడి వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం పరిధిలోని మోడేగాం గ్రామంలో తహసీల్దార్ హిమబిందు శుక్రవారం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సి.ఈ.ఓ దేవందర్, ఏ.ఈ.ఓ హారిక, రైతులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి


ప్రచారంలో పాల్గొన్న నాయకులు

నవతెలంగాణ-సదాశివనగర్

ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షులు బొల్లిపల్లి మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో బూత్ కమిటీ అధ్యక్షులతో ఎన్నికల్లో ప్రచార సరళిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్క కార్యకర్త ఎన్నికలయ్యే వరకు ఒక సైనికుడిగా తన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని కార్యకర్తలను కాపాడుకుంటుందని చెప్పారు. అలాగే మనం చేసిన పనులను వివరిస్తూ మన మేనిఫెస్టోలోని అంశాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకువెళ్లాలని ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలియజేయాలని బూత్ కమిటీ అధ్యక్షులను ఆదేశించారు. మేనిఫెస్టో ప్రతులను అందించారు. కార్యక్రమంలో స్థానిక సొసైటీ చైర్మన్ సదాశివారెడ్డి, జిల్లా కో ఆప్షన్ సభ్యులు మొహినుద్దీన్, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ నాయక్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఆశ మహేష్, రైతుబంధు అధ్యక్షులు బాలరాజు, నాయకులు జనార్ధన్, నర్సింలు, రమేష్, అన్ని గ్రామాల బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధాన్యాన్ని దళారులకు విక్రయించొద్దు

నవతెలంగాణ-పిట్లం/కోటగిరి

వరిధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి లబ్దిపొందాలని సింగిల్‌విండో సీఈఓ అశోక్‌గౌడ్, ఏఈఓ ప్రదీప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తిమ్మానగర్ సింగిల్‌విండో ఆధ్వర్యంలో మార్దండ, తిమ్మానగర్ గ్రామాలలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఈఓ ప్రదీప్‌రెడ్డి, విండో సిబ్బంది పాల్గొన్నారు.



పిట్లం : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

కోటగిరి: మండల కేంద్రంలో కోటగిరి ప్రాథమిక సహకార సంఘం పరిదిలోని వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని స్థానిక తహసీల్దార్ ప్రభాకర్ శుక్రవారం ప్రారం భించారు. 100 కిలోల ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2203, బి.గ్రేడ్ ధాన్యానికి రూ.2183 ప్రభుత్వం కొనుగోలు చేసన వారం రోజులలోపు రైతులకు అందజేస్తుందని ఈ అవకాశం రైతులు ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రైతుపేరుతో రాజకీయం చేయడం సిగ్గుచేటు

- జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి



రైతుల పేరుతో బిఆర్ఎస్ పార్టీ రాజకీయం చేయడం సిగ్గుచేటని జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి శుక్రవారం పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుబంధును అడ్డుకుంటుందని దుష్ప్రచారం చేయడం మానుకొని, ఎన్నికల కమిషన్ సూచించినట్లు నడుచుకోవలసిన బాధ్యత ప్రధాన రాజకీయ పార్టీలపై ఉంటుందని, డిసెంబర్ 3 తేదీ కంటే ముందు దమ్ముంటే రైతుబంధు అందించాలని, లేదంటే ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పెంచిన రైతుబంధుతో రైతులకు అందిస్తుందని పేర్కొన్నారు. వరి వేస్తే ఉరి అని రైతులను భయభ్రాంతులకు గురిచేసింది ఎవరని? ఉచిత ఎరువులు అందిస్తానని చెప్పి రైతులను మోసం చేసింది ఎవరని ప్రశ్నించారు. గత ఎన్నికల్లో రుణమాఫీ చేస్తానని చెప్పి, ఎన్నికలు వస్తున్నాయని సగం మంది రైతులకు మాఫీ చేసి, సగం మంది రైతులకు మొండి చేయి చూపింది మీ ప్రభుత్వం కాదా.. అని ప్రశ్నించారు.

బీఆర్ఎస్ ముమ్మర ప్రచారం

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పలు గ్రామాలలో అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ప్రచారం డిజిటల్ వీడియో ప్రదర్శనను ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. జుక్కల్ మండల కేంద్రంతో పాటు బస్వాపూర్, మహమ్మదాబాద్ తాండాలో ఉదయం, సాయంకాలం ప్రచారాలు చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను డిజిటల్ సినిమా రూపంలో ప్రదర్శిస్తూ, తెలంగాణలోని వాడుకలో ఉన్న గ్రామీణ యాసలో అర్థమయ్యే రీతీలో నిరంతరంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను డిజిటల్ పరదాపైన వివరిస్తూ ఓటర్లను అకట్టుకుంటూ పల్లెలో ప్రచారం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ డిజిటల్ ప్రచార వాహన ఇంచార్జీ ఎన్ఎమ్ బాలారాజ్, మాజీ మార్కెట్ చైర్మెన్ సాయాగౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నీలుపటేల్, బొల్లిగంగాధర్, యువనాయకులు రాజు, గజానన్ తదితరులు పాల్గొన్నారు.



డిజిటల్ వీడియోతో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్, బీజేపీలకు అభ్యర్థులు కరువు

- స్థానికంగా ఉన్న నన్ను నమ్మండి
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే హనుమంతు షిండే

నవతెలంగాణ-మద్నూర్

'జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలకు జుక్కల్ నియోజకవర్గంలో అభ్యర్థులు లేరని.. స్థానికుడినైనా నన్ను నమ్మండి ఈసారి ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపించండి' అని జుక్కల్ ఎమ్మెల్యే హనుమంతు షిండే అన్నారు. డోంగ్లి మండలంలోని పలు గ్రామాల్లో రెండవ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రచారాల్లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 400 రూపాయలకే సిలిండర్ అందిస్తామని చెప్పారు. పెన్షన్ల పెంపు, రైతుబంధు పెంపు, దళితబంధు ప్రతి ఒక్కరికీ అందిస్తామని తెలిపారు. ఎంపీపీ వాగుమారే లక్ష్మీ బాయి, ఈలేగావ్ సర్పంచ్, బిఆంఎస్ పార్టీ నాయకులు చాంద్ పటేల్, మదన్‌ఇప్పర్గా సర్పంచ్ రాజ్ కుమార్, లింబూర్ సర్పంచ్ మధుకర్ పటేల్, చిన్నటాక్లి సర్పంచ్ గీత లాలు, పెద్దటాక్లి సర్పంచ్ రాజాబాయి విలాస్, సిర్పూర్ సర్పంచ్ కవిత శంకర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హనుమంతు షిండే

బస్సులో పోగొట్టుకున్న ఫోన్‌ను అప్పగించిన బోధన్ ఏడిసి

నవతెలంగాణ-బోధన్

ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న బోధన్‌కు చెందిన ఉద్యోగి పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను బోధన్ డిపో ఎడిసి బిఎ రాణి తిరిగి ఆ ఉద్యోగికి అందించారు. వివరాల్లోకి వెళితే.. బోధన్‌కు చెందిన శుభం అనే ఉద్యోగి జిల్లా కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు విధులలో భాగంగా శుక్రవారం ఉదయం బోధన్ ఆర్టీసీ డిపోకు చెందిన బస్సులో ప్రయాణించిన ఆయన తన సెల్‌ఫోన్‌ను బస్సులో పోగొట్టుకున్నారు. అయితే అదే బస్సులో ప్రయాణిస్తున్న బోధన్ డిపో ఏడిసి బీఎ రాణి బస్సు సీటుపై ఉన్న సెల్ ఫోన్‌ను గుర్తించి పక్కనే ఉన్న వ్యక్తిని అడిగారు. సదరు వ్యక్తి ఆ సెల్‌ఫోన్ తనది కాదని చెప్పడంతో ఎడిసి బిఎ రాణి ఆ సెల్‌ఫోన్‌ను తీసుకున్నారు. అంతలో సెల్ ఫోన్‌ను పోగొట్టు కున్న ఉద్యోగి ఆయన ఫోన్‌కు కాల్ చేయగా ఫోన్ తన వద్ద ఉందని ఎడిసి స్పష్టం చేశారు. ఈ మేరకు బస్టాండ్ వద్ద విద్యాశాఖ లో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న శుభంకు ఫోన్‌ను బోధన్ డిపో ఏడిసి బిఎ రాణి అందించారు.



ఫోన్‌ను అప్పగిస్తున్న ఏడిసి బి.ఎ.రాణి

కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-కోటగిరి

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాలు అధికారంలో రాగానే ప్రవేశపెడుతుందని, కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని నియోజకవర్గ నాయకులు రోహిత్ ఆధర్వంలో ఇంటింటా ప్రచారం శుక్రవారం ప్రారంభించారు. వారి వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు మనోహర్, షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ సర్వే

నవతెలంగాణ-వర్ని

మండలంలోని మేడిపల్లి, ఘనపూర్, చందూర్ గ్రామాలలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ బూత్‌స్థాయి ఇంచార్జిల ఆధ్వర్యంలో ఇంటింటికి సర్వే చేపట్టారు. ప్రతి కుటుంబాల వద్దకు వెళ్లి వారి ఇంటినెంబర్, పేరు, వారింట్లో ప్రభుత్వం పొందిన సంక్షేమ పథకాల వివరాలు సేకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కర్లం సాయరెడ్డి, ప్యాక్స్ చైర్మన్ ప్యారం అశోక్, ముజ్జు, హైమద్, రాంరెడ్డి, జైరాం, మేడిపల్లి సర్పంచ్ రవి, ఘనపూర్‌లో గ్రామ అధ్యక్షులు కృష్ణ గౌడ్, రైతు సమన్వయ అధ్యక్షులు శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



సర్వే చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ బూత్‌స్థాయి ఇంచార్జీలు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



చెక్కులను అందజేస్తున్న రాములు

నవతెలంగాణ-వర్ని(చందూర్)

మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో నలుగురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ కోటగిరి రాములు, కార్యకర్తలు మైబూబ్, గోసుల హన్మండ్లు, అజీం, నజీర్, నీరడి బాలయ్య, గోగుర్ల చిన్నసాయిలు, ఖాజామోయినోద్దిన్, సాకలి పెద్ద భూమయ్య, పీట్ల మైషయ్య, చింతం గోపాల్, హైమద్, కటిక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని రోడ్లపై ఆరబెట్టొద్దు

నవతెలంగాణ-నిజాంసాగర్



మండలంలోని పలు గ్రామాలలోని రైతులు వరి ధాన్యాన్ని రోడ్లపై ఆరబెట్టవద్దని ఎస్ఐ రాజశేఖర్ శుక్రవారం తెలిపారు. రోడ్లపైనే ధాన్యం ఆరబోతతో రాత్రి సమయంలో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. రైతులు కల్లాల వద్ద ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలని సూచించారు. లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

భవానీపేట్‌లో టీడీపీ అభిమానుల నిరసన



రోడ్లు ఊడ్చి నిరసన తెలుపుతున్న టీడీపీ శ్రేణులు

నవతెలంగాణ-బోధన్

నారా చంద్రబాబు నాయుడును తక్షణమే విడుదల చేయాలని కోరుతూ మండలంలోని భవానీపేట్ గ్రామంలో శుక్రవారం టీడీపీ శ్రేణులు రోడ్లు ఊడుస్తూ వినూత్నంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు పల్లెంపాటి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. చంద్రబాబుకు మద్దతుగా నెల రోజులకు పైగా బోధన్‌లో నిరసన దీక్షలు చేపట్టామని ప్రస్తుతం నిరసన టెంటు తొలగించడంతో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం న్యాయ పోరాటంలో భాగంగా ఇలా రోడ్లు ఊడుస్తు గ్రామ పరిశుభ్రత కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు అభిమానులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో మాజీ డీసీసీబీ డైరెక్టర్ చేరిక



బీఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ డిసిసిబి డైరెక్టర్ ఫెరోజ్ బేగ్

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కందకుర్తి గ్రామానికి చెందిన మాజీ డిసిసిబి డైరెక్టర్ ఫెరోజ్ బేగ్, బోధన్ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ ఆమీర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గత కొన్ని సంవత్సరాలుగా డాక్టర్ వృత్తి చేసుకుంటూ ప్రజలకు సేవలు అందించారు. వారి తండ్రి బషీర్‌బేగ్ తెలుగుదేశం పార్టీలో కీలక నాయకుడిగా మండలంలో పేరు ఉంది. ఈ కార్యక్రమంలో కందకుర్తి సర్పంచ్ మీర్జా కలీం బేగ్, ఎంపీటీసీ అసద్‌బేగ్, నీలా సింగిల్ విండో చైర్మన్ ఇమామ్‌బేగ్, రఫిక్, అఖిల్ బేగ్, మోసిన్ బేగ్, తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేకున్నా..

అక్రమంగా రైస్‌మిల్లుల కొనసాగింపు

- ప్రభుత్వ ఆదాయానికి గండి
- భారీగా ధాన్యం నిల్వలు
- పట్టించుకోని అధికారులు

వర్ని ఉమ్మడి మండలంలో పలు రైస్‌మిల్లు యజమానులు లైసెన్స్ లేకున్నప్పటికీ అక్రమంగా రైసుమిల్లులను కొనసాగిస్తున్నారు. లైసెన్స్ ఉన్న రైస్‌మిల్లర్లు తప్పకుండా ప్రభుత్వానికి పన్ను చెల్లించాలి. కానీ పలు రైస్‌మిల్లులకు లైసెన్స్‌లు లేకపోవడంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడుతోంది. ఇదిలా ఉండగా.. లైసెన్స్ లేని రైస్‌మిల్లుల్లో సైతం కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యం ఉండటం గమనార్హం.

నవతెలంగాణ-వర్ని

రాష్ట్రంలోనే వరి ధాన్యం కొనుగోలులో వర్ని, మోస్రా, రుద్రూర్, చందూర్ మండలాలు ముందు స్థానంలో ఉంటాయి. అయితే ప్రస్తుతం ఎన్నికల కోడ్ పడటంతో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను కొంత ఆలస్యంగా ప్రారంభించారు. అయితే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని లైసెన్స్ ఉన్న రైస్‌మిల్లులకు తరలించాలి. తరలించిన ధాన్యాన్ని ఆ రైసుమిల్లుల యజమానులు గడువులోగా పట్టించి ప్రభుత్వానికి సరఫరా చేయాలి. కానీ గడువు పూర్తయినా పలు రైస్‌మిల్లులు ధాన్యంను పట్టించి ఇవ్వడం లేదు.

వర్ని ఉమ్మడి మండలాల్లో 23 రైస్‌మిల్లులు కొనసాగుతున్నాయి. ఇంకా కొన్ని నిర్మాణం సైతం చేపడుతున్నారు. ఇందులో ట్రేడింగ్ లైసెన్స్ (ధాన్యం ఎగుమతి దిగుమతి చేసేవి) 2 ఉండగా, అన్‌ట్రేడింగ్ లైసెన్స్ (కేవలం ధాన్యం పట్టించి ఇచ్చేవి) 4 కలిగి ఉన్నాయి. మిగతా 17 రైస్ మిల్లులకు లైసెన్స్‌లు లేవు. అయినప్పటికీ ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం ఈ రైసుమిల్లుల్లో భారీగా ఉంది. దీనిపై ఎస్‌ఎంసీ సెక్రెటరీని అడగగా రైస్ మిల్లర్లు జీఎస్‌టీ చెల్లించి నడుపుతున్నారని అది మాకు తెలియదని సమా ధానం ఇచ్చారు. లైసెన్స్ ఉన్న రైస్‌మిల్లర్లకు ప్రభుత్వ అనుమతి ఉంటుంది. అనుమతి ఉన్న రైస్‌మిల్లుల యజమానులే లైసెన్స్ లేనివాటికి ధాన్యం అప్పగిస్తున్నారని, దాంతోనే ధాన్యం భారీగా పేరుకుపోతుందనే ఆరోపణలు వస్తున్నాయి. అయితే రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని జిల్లా స్థాయి అధికారులు కొన్ని రైస్‌మిల్లర్లకు బియ్యం మార్పిడి చేసేందుకు ఇవ్వాల్సి ఉంటుంది. అందుకు ప్రభుత్వం రైస్‌మిల్లర్లకు పెట్టుబడి లేకుండా కమీషన్ ఇస్తుంది. ఆ బియ్యంను రైస్‌మిల్లర్లు గడువులోగా ఎఫ్‌సీఐకి తరలించాలి. కానీ గత యాసంగి ధాన్యం ఇప్పటికీ గోదాముల్లో నిల్వ ఉంది. దీనిపై నవతెలంగాణ ఏఎంసీ సెక్రెటరీని వివరణ కోరగా.. 'తమకు టార్గెట్ తక్కువ ఇచ్చారు.' అంటూ పలు రైస్‌మిల్లు యాజమాన్యాల మధ్య విభేదాలు రావటంతో నిర్లక్ష్యం జరుగుతుంది. ఈ విషయం జిల్లా కలెక్టర్ వరకు వెళ్లింది. తమకు మాత్రం 6 రైస్ మిల్లర్ల నుంచి బిల్లులు చెల్లిస్తున్నారు' అని సెక్రెటరీ తెలిపారు. లైసెన్స్ లేకున్నా రైస్‌మి ల్లులు నడుపు తున్న యాజమాన్యాలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ఓ రైసుమిల్లులో నిల్వ ఉన్న ధాన్యం

ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలి

- కందకుర్తి చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసిన సీపీ

నవతెలంగాణ-రెంజల్

చెక్‌పోస్ట్ ద్వారా వెళ్లే ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని సిపి కల్మేశ్వర్ సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని కందకుర్తి అంతరాష్ట్ర చెక్‌పోస్ట్‌ను సిపి కల్మేశ్వర్ శుక్రవారం అకస్మికంగా తనిఖీ చేశారు. రాబోవు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలని ఆయన సూచించారు. అనంతరం కందకుర్తి గోదావరి త్రివేణి సంగమం గురించి అడిగి తెలుసుకున్నారు. మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న అంతరాష్ట్ర చెక్‌పోస్ట్‌ను సైతం ఆయన తనిఖీ చేశారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా డబ్బులు తీసుకువెళ్లే వ్యక్తులకు క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆయన అన్నారు. చెక్‌పోస్టుల గుండా మద్యం సరఫరా అయ్యే అవకాశం ఉన్నందున ప్రతి వాహనాన్ని వదలకుండా తనిఖీలు చేయాలన్నారు. ఆయన వెంట ఏసీపీ కిరణ్ కుమార్, బోధన్ రూరల్ సీఐ శ్రీనివాస్ రాజ్, రెంజల్ ఎస్సై ఉదయ్ కుమార్, చెక్ పోస్ట్ సిబ్బంది తదితరులున్నారు.



వాహనాలను తనిఖీ చేస్తున్న సీపీ

టీఎస్ వర్క్‌షాపునకు సుర్బిర్యాల్ విద్యార్థిని ఎంపిక

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని సుర్బిర్యాల్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని వి.సాయిచరణి, హైదరాబాదులోని టీఎస్ హబ్‌కు ఎంపికైనట్టు గైడ్ టీచర్ పసుపుల రఘునాథ్ శుక్రవారం తెలిపారు. కరెంట్ లేకుండా బ్రిక్స్ లిఫ్టింగ్ అనే మోడల్ వర్క్ షాప్‌లో ఇంకా డెవలప్ చేయడానికి ఎంపిక అయిందని తెలిపారు. రాష్ట్రంలో ఇంటింటా ఇన్నోవేటర్ అనే కార్యక్రమం ద్వారా ఈ మోడల్ ఎంపిక అయినట్టు వివరించారు. ఇది 15 ఆగస్టు నాడు నిజామాబాద్ పరేడ్ గ్రౌండ్లో ప్రదర్శించి మంత్రి ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్స్ అందుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో 63సెలెక్టెడ్ ప్రాజెక్ట్స్‌లో ఈ ప్రాజెక్టు వర్క్ షాప్‌నకు ఎంపిక కావడం ఆనందంగా ఉందని విద్యార్థిని వి.సాయిచరణి తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు నారాయణ, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు.



వృథాకోసమేనా కోట్ల నిధులు?

- సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

వృథా కావడం కోసమేనా కాళేశ్వరానికి తెలంగాణ ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులు ఖర్చు పెట్టిందని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ ఆరోపించారు. శుక్రవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని నిధులు తెలంగాణ ప్రజలకు సంక్షేమ పథకాలకు కాకుండా, ఉద్యోగుల వేతనాలు సమయానికి ఇవ్వకుండా కాళేశ్వరం ప్రాజెక్టుకు నిధులు కేటాయించి మేడిగడ్డ బ్యారేజ్ వద్ద నిర్లక్ష్యంగా నిర్మాణం జరుగుతుందంటే తెలంగాణ నిధులు వృథాయేనా అని కేసీఆర్‌ను ప్రశ్నిస్తున్నామన్నారు. భూపాలపల్లి జిల్లాలో కాలేశ్వరం ప్రాజెక్ట్ మేడిగడ్డ బ్యారేజ్ వద్ద వంతెన కుంగిపోవడం వెనుక కాంట్రాక్టర్ల సంబంధిత అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుందని అన్నారు. కేంద్ర జల వనరుల శాఖ అధికారులు నాణ్యత లోపం లేదని తెలుపుతున్నారంటే బీఆర్‌ఎస్‌పై ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందని దీన్ని ప్రజలు గుర్తుపెట్టుకుంటారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని సంపదనంతా కాలేశ్వరం ప్రాజెక్టు పేరుతో కోట్లాది రూపాయలు వెచ్చించినప్పటికి నాణ్యత లోపాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడానికి కారకులైన ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్లు, అధికారుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి తెలియజేస్తాం అని అన్నారు. సమావేశంలో సిపిఐ నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ కార్యదర్శి వై. ఓమయ్య, నాయకులు బాజన్న, మోహన్, సలీం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్

అనుమతి లేని కల్లు దుకాణంపై పోలీసుల దాడి

నవతెలంగాణ-రామారెడ్డి

అనుమతి లేకుండా కల్లు విక్రయిస్తున్న దుకాణంపై ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం దాడి చేసి కేసు నమోదు చేశారు. ఎస్సై విక్రం తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గోకుల్ తాండ గ్రామపంచాయతీ పరిధిలో అక్రమంగా కల్లు విక్రయిస్తున్న మంగ్యాపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.



ప్రతి ఒక్కరూ ఖాతా కలిగి ఉండాలి

- సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి
- గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ పురం నవీన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

18 నిండిన ప్రతి ఒక్కరూ ఏదైనా బ్యాంకులో తప్పకుండా ఖాతా కలిగి ఉండాలని, ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సైబర్ మోసాలకు చాలామంది గురవుతున్నారని దాని పట్ల జాగ్రత్తగా చూడాలని నిజామాబాద్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ పుర నవీన్ అన్నారు. శుక్రవారం ఇందల్వాయి మండలంలోని గన్నారం గ్రామంలో నగదురహిత ఆర్థిక లావాదేవీలు ఇన్సూరెన్స్ కలిగి మృతిచెందిన వారికి చెక్కులు ఖాతాదారులకు పలు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి ప్రజలకు ఏదైనా సబ్సిడీ ఇతర మార్గాల ద్వారా వచ్చే డబ్బులను నేరుగా లబ్ధిదారు ఖాతాలోనే వస్తున్నాయని తెలిపారు. దీనివల్ల ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఖాతా కలిగి ఉండాలన్నారు. ఖాతాతో బీమా సదుపాయాలు ఉన్నాయని, అనుకోని ఘటన ఏదైనా జరిగితే వారసులకు బీమా డబ్బులు అందుతాయని తెలిపారు. గ్రామానికి చెందిన ఎరుగు స్వరూప రాణి భర్త ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్‌లో ఒక వెయ్యి రూపాయలు కట్టి ప్రమాదవశాత్తు మృతి చెందితే భార్యకు బీమా డబ్బులు రూ.20 లక్షలు, అంత్యక్రియల కోసం రూ.10వేలు అందజేసినట్టు వివరించారు. బ్యాంకుల ద్వారా వ్యవసాయ వ్యాపార తదితర రుణాలను తీసుకొని లబ్ధి పొందుతూనే తిరిగి క్రమం తప్పకుండా చెల్లించి బ్యాంకులకు తోడ్పాటునందించాలని తెలిపారు. అంతకు ముందు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ గన్నారం బ్రాంచ్ శాఖ మేనేజర్ టక్కుర్ సంతోష్, ఆర్‌బిఐ ఎల్‌డిఓ అనిల్ కుమార్, సర్పంచ్ కుంట మోహన్ రెడ్డి మాట్లాడారు. సమావేశంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, గ్రామస్తులు, ఖాతదారులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న బ్యాంకు అధికారులు

జీజీహెచ్‌కు ఉత్తమ ప్రశంసాపత్రం

- తల్లిపాల వారోత్సవాల్లో జాతీయ స్థాయిలో గుర్తింపు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు-2023కు గాను నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి (జీజీహెచ్‌కు) డబ్ల్యూఏబిపి మలేషియా, బిపిఎన్ఐ ఇండియా, అంతర్జా తీయ సంస్థల ఆధ్వర్యంలో ఉత్తమ ప్రశంసా పత్రం గుర్తింపు లభించిందని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రతిమ రాజ్ తెలిపారు. శుక్రవారం ఆసుపత్రి ఆవరణం లో విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. డబ్ల్యూ బి ఏ(మలేసియా) బిపిఐఎన్ (భారత్) అంతర్జాతీయ సంస్థల ఆధ్వర్యంలో 1.8.2023 నుండి 7.8.2023 వరకు నిర్వహించి ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో జాతీయ స్థాయిలో పీడియాట్రిక్ విభాగం ఆధ్వర్యంలో ఆస్పత్రిలోని గర్భవతులకు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేయడం, తల్లిపాల ప్రాముఖ్యతకు సంబంధించిన చిత్రలేఖనం, ప్రదర్శన, ప్రతిజ్ఞ వంటి కార్యక్రమాల వల్ల గుర్తింపు వచ్చినట్టు తెలిపారు. నర్సింగ్, మెడికల్ విద్యార్థులకు తల్లిపాల అంశంపై శిక్షణ, చర్చ, కమ్యూనిటీ స్థాయిలో ప్రజలకు తల్లిపాల ప్రాముఖ్యత పై అవగాహన కల్పించామన్నారు. సమావేశంలో డా. కవిత, డా శ్రీనివాస్, డా. గోపాల్ సింగ్, డా. రాజశేఖర్, డా.నిరుప్ రెడ్డి, డా. దీపక్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

